


క్రీడాకారులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, హాకీ స్టిక్స్ పంపిణీ

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి




సోమవారం 8 జూన్ 2026 పేజీలు : 14



## పల్లె నిద్ర చేస్తూ... ప్రజలతో మమేకమవుతూ...!

'జనంతో మాట - పల్లె బాట' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ

వార్త 2లో

## పల్లెల్లో ప్రగతి సింగిడిలు

# వెల్లి విరుస్తున్నాయి...!

సంక్షేమ పథకాలతో ప్రజల్లో హర్షం - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

ఆమనగల్లులో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో పల్లెల్లో ప్రగతి సౌరభాలు వెల్లి విరుస్తున్నాయని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం వేములపల్లి మండలంలోని ఆమనగల్లు లో నిర్మాణాలు పూర్తి చేసుకున్న 14 ఇందిరమ్మ ఇళ్ళను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాలు అభివృద్ధి చెందాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వీటికి తోడు స్థానిక ఎమ్మెల్యే వినూత్న కార్యక్రమాలతో ప్రజల సమస్యల పరిష్కారానికి...మిగతా 2లో

అంజిరెడ్డి రివర్ హాస్పిటల్‌లో ఈఎస్ఐ సేవల

## కౌంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణం లోని ప్రముఖ కార్పొరేట్ వైద్యశాల అంజిరెడ్డి రివర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన ఈఎస్ఐ ప్రత్యేక సేవల కౌంటర్ ను ఆదివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ మరియు పరిసర ప్రాంతాల్లోని వేలాది మంది కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని, వారికి అత్యాధునిక కార్పొరేట్...మిగతా 2లో






## బుద్ధవనం సందర్శించిన పల్నాడు ఎస్ పి

మంత్రి పొన్నం ను కలిసిన

## కుమ్మర సంఘం నాయకులు

కుమ్మర కుల సమస్యలపై మంత్రికి వినతి

కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం



# పల్లె నిద్ర చేస్తూ... ప్రజలతో మమేకమవుతూ...!

## ‘జనంతో మాట – పల్లె బాట’ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

### వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ లు

**మిర్యాలగూడ,జూన్ 07,( ప్రజాజ్యోతి ):**

తాను నాయకుణ్ణి కాదు.. సేవకుణ్ణి అని చెప్పుకుని.. ఆచరణలో చూపించే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారమే ధ్యేయంగా...



నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ‘జనంతో మాట – పల్లె బాట’ అనే వినూత్న కార్యక్రమానికి వేములపల్లి మండలంలో తనకు సెంటిమెంట్ గా అచ్చొచ్చిన అమనగల్లు గ్రామం నుండి ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఆర్డీవో రమణారెడ్డి, డీఎస్పీకే రాజశేఖర్ రాజు లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి వారం రోజులలో ఐదు రోజులపాటు ఎమ్మెల్యే స్వయంగా గ్రామాలలో పర్యటించి, పల్లెనిద్ర చేసి గ్రామస్తులతో సుదీర్ఘంగా చర్చించి,ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను సమస్యలు తెలుసుకోనున్నట్లు తెలిపారు. సేకరించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, సంక్షేమ పథకాలనుసమర్ధవంతంగా అమలు చేసేందుకు ఈ కార్యక్రమంఅనువుగా ఉంటుందన్నారు.కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, ప్రజల కష్టసుఖాలను సమస్యలనుక్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు జనంతో మాట – పల్లెబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. వారంలో ఐదు రోజులు జనం మధ్య ఉండేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా మన్నారు. శనివారం రాత్రి ఆమనగల్లులో నాయకులు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పల్లెనిద్ర చేశారు. తమ సమస్యలు తెలుసుకునేందుకు తాము ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి స్వయంగా తమ గ్రామానికి వచ్చి రాత్రి వేళల్లో తమతో ముచ్చటించి సమస్యలను తెలుసుకోవడం, నిద్రించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టటం పలువురికి ఆదర్శనీయమంటూ జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పిల్లల సందీప్, ఉప సర్పంచ్ షాలెంరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కాంతారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, హాకీ స్టిక్స్ పంపిణీ

చిట్యాల జూన్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, యువజన మరియు క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గత మార్చి 24న ప్రారంభమైన ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరం ఆదివారం స్థానిక ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ బిక్షం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణా శిబిరంలో శిక్షణ తీసుకున్న క్రీడాకారులకు గ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్‌లను అందజేశారు. ?ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ మన జాతీయ క్రీడ అయిన హాకీకి సంబంధించిన శిక్షణా శిబిరాన్ని ఉరువడ్ల గ్రామంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు హాకీలో అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం గర్వకారణమన్నారు. క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా, విద్యార్థుల్లో మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు పోటీతత్వాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇలాంటి ఉచిత శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకుని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ వేసవి శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ భానుశ్రీ, తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షుడు పల్లపు బుధుడు, మార్కెట్ డైరెక్టర్ కోనేటి



యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొలగోని నరసింహల హాకీ స్టిక్స్‌ను పంపిణీ చేశారు. అలాగే మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి క్రీడాకారులకు సాక్స్‌లను స్పాన్సర్ చేయగా, ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ?ఈ ముగింపు వేడుకల్లో ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, అగ్రికల్చర్ ఏఈఓ మందుగుల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు గంగాపురం రాము, మర్రి కల్పన, మర్రి సంధ్య తో పాటు సీనియర్ క్రీడాకారులు జనగాం స్వామి, గంగాపురం వెంకన్న, జలపాల రాము, రెండో వార్డు మెంబర్ స్వాతి శ్రీనివాస్, ఈర్ల గోపాల్, పట్లా జనార్ధన్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంజిరెడ్డి రివర్ హాస్పిటల్ లో ఈఎస్ఐ సేవల కౌంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

(మొదటి పేజీ తరువాయి)

వైద్య సేవలను ఉచితంగాఅందించేందుకు ఈ సరికొత్త ఈఎస్ఐ కౌంటర్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.గతంలో ఈఎస్ఐ సేవల కోసం కార్మికులు హైదరాబాద్ లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు మిర్యాలగూడ పట్టణంలోనే అంజిరెడ్డి రివర్ హాస్పిటల్ లో ఈ కౌంటర్ ఏర్పాటుతో స్థానికంగానే తక్షణ అత్యవసర వైద్యం అందుతుందని హర్షం వ్యక్తం చేశారు.ఈఎస్ఐ పరిధిలోకి వచ్చే కార్మికులు, వారి కుటుంబ సభ్యులు రూపాయి ఖర్చు లేకుండా ఇక్కడ నాణ్యమైన వైద్య సేవలు పొందవచ్చు



అన్నారు.ఈ సదుపా యాన్ని మిర్యాలగూడ ప్రాంతంలోనికార్మికులందరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,డిసిసి కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, హాస్పిటల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, ప్రముఖ డాక్టర్లు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రగతి సింగిడిలు వెల్లి విరుస్తున్నాయి...!

**సంక్షేమ పథకాలతో ప్రజల్లో హర్షం**

**– జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**ఆమనగల్లు లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం**

**పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**

(మొదటి పేజీ తరువాయి)

కృషి చేయటం హర్షనీయమన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి సర్కార్ దూసుకుపోతుందని ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్, పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ అందించటం, మహిళలకు వడ్డీ లేని రుణాల ద్వారా మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం ను రాష్ట్రానికి దిక్సూచిగా చేసేందుకు, ప్రభుత్వాన్నించే పథకాలతో పాటు వినూత్న కార్యక్రమాలతో తన సొంత నిధులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి, గ్రామాల అభివృద్ధి, ఇందిరమ్మ రాజ్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే అభివృద్ధిలో దూసుకుపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో ఎస్ రమణారెడ్డి, డీఎస్పీ కే రాజశేఖర్ రాజు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, చిరుమర్రి కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, సర్పంచ్ పిల్లల సందీప్, ఉప సర్పంచ్ షాలెంరాజు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# తాటి చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 7 (ప్రజాజ్యోతి):**



మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో తాటి చెట్టుపై నుంచి జారిపడి ఓ గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. కుటుంబ పోషణ కోసం ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి చెట్లు ఎక్కే గీత కార్మికుడు దుబ్బాక యాదయ్య శనివారం జరిగిన ప్రమాదంతో ఆసుపత్రి పాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ముక్తాపూర్ గ్రామానికి చెందిన యాదయ్య కల్లు గీత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటిలాగే శనివారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కిన అతడు ప్రమాదవశాత్తు జారి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన యాదయ్యను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. వైద్య పరీక్షల్లో యాదయ్యకు రెండు పక్కటెముకలు విరిగి లోపలి అవయవాలను గుచ్చుకున్నట్లు వైద్యులు గుర్తించారు. అతని ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ఆసుపత్రి మంచంపై ఉండటంతో భార్యా పిల్లలు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఈ ఘటనతో ముక్తాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. యాదయ్య త్వరగా కోలుకుని తిరిగి కుటుంబ సభ్యుల మధ్యకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# స్నేహితుల ఆర్థిక సహాయం



**మోత్కూరు, జూన్ 7 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-2006 బ్యాచ్ కు చెందిన ముప్పిడి సుజాత భర్త కందుకూరి రాజు డయాలసిస్ తో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకుని ఆమె స్నేహితులు రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం వేముల కొండకు వెళ్లి ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ రాజశేఖర్, ఎడ్ల యాకు, బుంగపట్ల మహేష్ కడమంచి ధనుంజయ్, గొలుసుల శేఖర్, కందుల కవిత తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్‌పీ ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడిగా ఎలిమినేటి బుచ్చయ్య నియామకం



ఆత్మకూరు(ఎం), జూన్ 7 (ప్రజా జ్యోతి): ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడిగా ఎలిమినేటి బుచ్చయ్య నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్, ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎలిమినేటి బుచ్చయ్య మాట్లాడుతూ, పార్టీ రాజ్యాధికార భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మోత్కూర్ - రాజన్న గూడెం రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో !

**మోత్కూరు, జూన్ 7 (ప్రజా జ్యోతి):**




మోత్కూరు నుండి రాజన్న గూడెం వరకు ఉన్న అసంపూర్తి రోడ్డును వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలవుతున్న ఇక్కడ గెలిచిన శాసనసభ్యులు మందుల సామేలు మున్సిపాలిటీ ఎలక్షన్ల కోసం జెసిబిలు పెట్టి ట్రాక్టర్లతో పని మొదలు పెట్టి ఎలక్షన్లు ముగిసిన వెంటనే పనులు నిలిపివేశారు అని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి కాంగ్రెస్ నాయకులు సమస్యను తీసుకెళ్లిన నేటికీ పరిష్కారానికి నోచుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈనెల 15వ తారీకు వరకు రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆర్ అండ్ బి ఏ ఈ మెంట స్వామి తెలపడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మున్సిపల్ అధ్యక్షులు జంగ శీను, మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి, రైతు బంధు మాజీ అధ్యక్షులు కొండ సోమీమల్లు మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్ భయనీ పిచ్చయ్య , రాంపాక నాగయ్య, మూడో వార్డు కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, ఎస్సీ, ఎస్టి, మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, సింగిల్ విండో డైరెక్టర్ సామ పద్మా రెడ్డి, మండల మున్సిపాలిటీ నాయకులు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, కూరెళ్ల పరమేష్, జంగ శివ, మొరిగాల శ్రీను, బొడిగ శ్రీను, వెంకన్న, డాక్టర్ కోక బిక్షం, చేతరాశి చంద్రయ్య, లోతుకుంట స్వామి, అన్నందాస్ విద్యాసాగర్, తాటి లక్ష్మణ్ , పొన్నెబోయిన మచ్చ గిరి, జంగ నరేష్ , కూరెళ్ళ రమేష్ , చుక్క అశోక్, దాసరి నరేష్, దాసరి నవీన్, కొంపెల్లి మల్లేష్, బొడిగ మల్లేష్, పసునూరి యాదయ్య, చెడిపల్లి ఆనందు, నాగరాజు , బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా బడిబాటతో విద్యా చైతన్యం

## పిల్లలందరూ పాఠశాలల్లో చేరాలని సర్పంచ్ పిలుపు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి)**



మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఆదివారం "ఇంటింటా బడిబాట" కార్యక్రమాన్ని సర్పంచ్ దిరావత్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ పాఠశాల వయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దిరావత్ వెంకటేష్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా చూడటం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో ఒక్క విద్యార్థి కూడా బడికి దూరంగా ఉండకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, జెడ్పీహెచ్ఎస్, పీఎస్ ప్రధానోపాధ్యాయులు గురునాథం, జగదీశ్వర్, మాజీ ఎంపీటీసీ ఏడునోజు రాజనారాయణ, వార్డు సభ్యులు ఎర్ర విక్రమ్, కుమ్మరి బుచ్చిబాబు, మొగిలిపాక అనిత-సుధాకర్, మొగిలిపాక గోపాల్, ఉపాధ్యాయులు వందన, రవి, జెడ్పీహెచ్ఎస్, పీఎస్ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరులో కాంగ్రెస్‌కు కొత్త జోష్.. నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**భూదాన్ పోచంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జూలూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ నూతన కమిటీని కార్యకర్తల సమక్షంలో ఎన్నుకున్నారు. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా ఒంటెద్దు వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా సిరిపాంగి గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా సందెని బాలకృష్ణ, కోశాధికారిగా గంగాపురం శివ, మైనార్టీ కార్యదర్శిగా ఎండి చాంద్ పాషా ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా దత్తాయిగూడెం శ్రీధర్, కమటి శరత్, కేతం నాగరాజు, మూటపురం ప్రభాకర్, చిలువేరు ఐలయ్య, సందిని అఖిల్, కొత్తపల్లి శ్రీనివాస్, గువ్వల నాగరాజు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పార్టీ కార్యకర్తలు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



## కష్టకాలంలో మాధవి కుటుంబానికి అండగా నిలిచిన 2009-10 బ్యాచ్ మిత్రులు

**ఆత్మకూర్ ఎం జూన్ 7 (ప్రజాజ్యోతి)**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోయిన రేగు మాధవి కుటుంబానికి 2009-10 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు మానవత్వంతో ముందుకు వచ్చి రూ.56,116 ఆర్థిక సహాయం అందజేశారు. మాధవి కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకున్న తోటి మిత్రులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఈ సహాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న స్నేహితురాలికి అండగా నిలవడం ద్వారా స్నేహ బంధానికి నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా మాధవి కుటుంబ సభ్యులు సహాయం అందించిన ప్రతి మిత్రునికి కృతజ్ఞతలు తెలిపారు. స్నేహితుల సహకారం తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లం నవీన్, బత్తిని ప్రదీప్, మక్తల అనిల్, తవిటి రాజు, కొంగరీ విద్యాసాగర్, సూరారం శ్రీకాంత్, జిట్ట నాగరాజు, బొడ్డు ప్రభాకర్, సుల్తాన్ సరిత, బొక్క హేమలత, రేగు మమత తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 10న, కలెక్టరేట్ ముందు జరిగే సిపిఐ ధర్నాని జయప్రదం చేయండి

## - జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజాజ్యోతి ):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూన్ 10న నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిర్వహించే ధర్నా కు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో జిల్లా యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం క్రూడ్ ఆయిల్ ధరలు పెరగక ముందే ఒక నెలలో ఆరుసార్లు డీజిల్,పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచడం వలన సామాన్య ప్రజలపై పెను భారం పడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి వచ్చినప్పుడు 74 రూపాయలు ఉన్నటువంటి పెట్రోల్ నేడు మూడంకల స్థాయిలో పెట్రో ధరలు పెరగడంతో రైతులపై, రవాణా వ్యవస్థ మీద భారం పడటంతోపాటు నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు విపరీతంగా పెరిగినయన్నారు. అంతే కాకుండా




అడుగుపిండి ఒక బస్తాకు 300 నుండి 400 రూపాయల వరకు పెరగడం వలన దాంతోపాటు డీజిల్ పెరగడం వలన గతం కంటే రైతులకు పెట్టుబడి ఎక్కువ పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి విధానాలు ఈ భారత దేశంలో సామాన్య మధ్యతరగతి పేద ప్రజలు బ్రతికే ఒక భారంగా జీవనం గడుపుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యూరియా యాఫ్ తీసుకొచ్చి రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,యుద్ధ ప్రాతిపదిక పైన యూరియా యాఫ్ ని తొలగించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలన్నిటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమితి సభ్యులు బస్కా పరమేష్,మద్దిరాల వేణుగోపాల్ రెడ్డి,రోష మురళి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నిలిగొండ సాయిలుకు నివాళులు

**మోత్కూరు, జూన్ 7 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు నిలిగొండ సాయిలు ఆదివారం ఉదయం మరణించడం జరిగింది. ఆయన పార్తివ దేహానికి పలువురు రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలలు వేసి



ఘనంగా నివాళులు అర్పించారు. వీరితో పాటు కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ విభాగశీ అధ్యక్షుడు మారుపాకల బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షుడు చేతరాశి అంజయ్య, యువత విభాగం మారుపాకల వెంకటేష్, మోత్కూరు శాఖ గ్రంథాలయం చైర్మన్ కోమటి మచ్చగిరి నివాళులర్పించారు. సాయిలు 25 సంవత్సరాలు పాటు విశ్వ భారతి పాఠశాలలో 30 సంవత్సరాలు హెడ్మాస్టర్ గా పనిచేసి ఎంతోమంది ఉపాధ్యాయులను తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన భౌతిక కాయంపై విశ్వభారతి పాఠశాల కాషాయం, తెలుపు రంగు దుస్తులను పరిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు అంబటి వెంకటేష్, చోళ్ళేటి సోమేశ్, పురుగుల శ్రీను, భైరబోయిన కార్తిక్, సైదులు, చోళ్ళేటి నరేష్, అనిల్ ఉపాధ్యాయ బృందం బయ్యని రాజు, సజ్జనం మనోహర్, బిట్ల ఆనంద్, పురుగుల రాములు, దేవినేని అరవింద్ రాయుడు, పుట్ట వేణు, పెండ్యాల రవి చందర్ తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్ల తర్వాత ప్రారంభం కానున్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల

**ఈ విద్యా సంవత్సరం (2026-27) నుంచే క్లాసులు**

**- తెలుగు,ఇంగ్లీష్ మీడియాల్లో విద్యాబోధన**

**- సోమవారం నుంచి బడిబాట కార్యక్రమం**

**నాగార్జున సాగర్,జూన్ 7 ప్రజా జ్యోతి**

నాగార్జున సాగర్ హిల్ కాలనీలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల తిరిగి ప్రారంభం ప్రారంభించనున్నట్లు బాలికల ఉన్నత పాఠశాల హెచ్.ఎం ధనమ్మ,ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు,ప్రభుత్వ ఆదేశాల మేరకుజిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖాధికారి మండల విద్యాధికారిల ఉత్తర్వుల ప్రకారం,నాగార్జునసాగర్ హిల్ కాలనీప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శేషు,పాఠశాల



హెచ్ఎం ధనమ్మ, సందర్శించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గత మూడు సంవత్సరాలుగా మూతబడిన ఈ పాఠశాలను,ప్రస్తుత విద్యా సంవత్సరం 2026-27 నుండి పున ప్రారంభించను న్నట్లు తెలిపారు, విద్యార్థినులకు అనుకూలంగా తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో నాణ్యమైన విద్యాబోధన అందించడా నికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు,ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి పాఠశాల ఉపాధ్యాయులు హిల్ కాలనీ పరిసర ప్రాంతాల్లోని ఇంటింటికీ రానున్నారు పాఠశాల పునప్రారంభం వివరాలను తల్లిదండ్రులకు,వివరించి,అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

# ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఆత్మకూరు ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ఎన్నిక

**ఆత్మకూరు, జూన్ 7 (ప్రజాజ్యోతి)**

ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆత్మకూరు గ్రామ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం స్వప్న, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మామిడి కవిత శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుస్స కుమార్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని మజ్జిగ నరేష్ పేర్కొన్నారు. ఉప సర్పంచ్‌ల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ఫోరం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.



# ఘనంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**భూదాన్ పోచంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి):**

మండలంలోని దోతిగూడెం గ్రామంలో శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం గుడి కమిటీ చైర్మన్ పగిళ్ల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. భక్తుల నామస్మరణలు, మంగళ వాయిద్యాల మధ్య స్వామివారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సతీమణి వనిత శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, కడ్తాల్ సీఐ సైదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మైపాల్ రెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాట జంగయ్య, గుడి కమిటీ చైర్మన్ పగిళ్ల సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పగిళ్ల రామ్ రెడ్డి, లక్ష్మీనరసింహా స్వామి దేవాలయం శాశ్వత ధర్మకర్త దేవరపల్లి బుచ్చిరెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు బాల మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రసాదం విష్ణు, కోశాధికారి ముద్దం సత్యం యాదవ్, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దం శ్రీశైలం, ఉపసర్పంచ్ బద్దం వెంకటరెడ్డి, వార్డు సభ్యుడు ముద్దం హరీష్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



# ప్రతి మాదిగ విద్యార్థి ఉన్నత చదువులు చదవాలి

## ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి

**ఆలేరు జూన్ 7 ప్రజా జ్యోతి**

ప్రతి భార్య విద్యార్థి ఉన్నత చదువులు చదివి యువత ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్లచంద్రస్వామి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు అంబేద్కర్ విగ్రహం ఎదుట అవగాహన కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మాదిగ విద్యార్థి ఉన్నత చదువుల్లో రాణించి గొప్ప శిఖరాలు అధిరోహించాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ 31 ఏళ్ల అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించి ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందని వర్గీకరణ ఫలాలు విద్యార్థులు



యువత అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల నరసింహారావు, నాయకులు బిక్షపతి, సోమయ్య, సూర్యం, సాయి, సురేష్, బాబు, యుగంధర్ ,అశోక్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓగా బాధ్యతల స్వీకరణ



**హాలియా,జూన్7(ప్రజా జ్యోతి)**

అనుముల మండల నూతన విద్యాశాఖ అధికారిగా రమావత్ రామచంద్రయ్య బాధ్యతలు స్వీకరించారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వుల మేరకు శనివారం తన బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ప్రస్తుతం చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఆయనను అనుముల మండల ఎంఈఓ గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నల్లగొండ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తానన్నారు.బాధ్యతలను అప్పగించిన విద్యాశాఖ ఉన్నతాధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన రామచంద్రయ్యకు పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయ ులు ,విద్యాశాఖ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



**ఆలేరు జూన్ 7 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఇటీవల మరణించిన బందుల మొగులయ్య, వడ్డెబోయిన అచ్చయ్య,మార్గం నరసింహ ఇటీవల మరణించడంతో బిర్లా ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ప్రతి నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం చొప్పున ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమండల శ్రీనివాస్, భాస్కర్ రఘునాథరాజు , బుగ్గ కొమురయ్య ,కొల్లూరు యాదగిరి, ఇస్తారి ,మల్లేష్ ,బుచ్చాలు, నాగరాజు మహేందర్, ఉదయ్, వెంకటేశు ,శంకర్ ,సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 07, (ప్రజాజ్యోతి) : పెరిగిన ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికుల కూలీరేట్లను పెంచాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి





సత్యం డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు సిపిఐ మద్దతును ప్రకటించింది. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సమ్మె చేస్తున్న కార్మికుల వద్ద కూర్చున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. పెన్షన్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలని న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పల్లె గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు దుబ్బాక సంజీవ, నాయకులు దుబ్బాక పెద్దలు, కొల్లూరు సత్యనారాయణ, జనగాం శంకరయ్య, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకటవ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నరేందర్ ఎన్నిక

**ఆలేరు జూన్ 7 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎలుగల నరేందర్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూల సత్తయ్య, రసూల్ ,శంకర్, యాదగిరి ,వెంకటేష్ ,శేఖర్ ,రాజు, బాబా ,రాజేష్ ,భాను తదితరులు పాల్గొన్నారు.



# ఆదివారము వైద్య సేవలు అందించాలి

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 07, (ప్రజాజ్యోతి) : ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాలలో ఆదివారం సైతం ప్రజలకు వైద్య సేవలు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి శ్రీనివాసచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం సిపిఎం నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఆసుపత్రిలో ఇద్దరు సిబ్బంది మాత్రమే ఉన్నారని తెలిపారు. అలాగే రక్త పరీక్షలు ఎక్స్రేలు, తాగునీ రు మూత్రశాలలు వంటి సౌకర్యాలు కూడా ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు. మండలం నుంచి రోగులు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యాన్ని ఎంచుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రోగులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ టియు కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, మండల కమిటీ సభ్యులు రాచకొండ కృష్ణ, సురవి కృష్ణమూర్తి, గంగాదేవి బిక్షపతి, కొమ్ము మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**నాంపల్లి, జూన్,07(ప్రజా జ్యోతి):**

తెలంగాణలో విద్యను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే హక్కుగా కాకుండా, కార్పొరేట్ సంస్థలకు లాభాల వనరుగా మార్చిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై భారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారానికి గురిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం మౌనంగా ఉండటం బాధాకరమన్నారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అప్పులు చేసి పిల్లల చదువుల కోసం ఫీజులు చెల్లిస్తున్న పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం మాత్రం కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



# హైటెక్స్‌లో త్రెడ్ పోచంపల్లి చేనేత ప్రదర్శనకు చివరి రోజు భారీ స్పందన

## పోచంపల్లి చేనేతకు ప్రత్యేక గుర్తింపు ఉందన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## స్టాల్ నిర్వాహకులకు సర్టిఫికెట్ల ప్రదానం

**భువనగిరి జూన్ 07(ప్రజా జ్యోతి న్యూస్)**





హైదరాబాద్ హైటెక్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన "త్రెడ్ పోచంపల్లి" చేనేత వస్త్ర ప్రదర్శన ఆదివారం విజయవంతంగా ముగిసింది. ప్రదర్శన చివరి రోజు సందర్శకుల తాకిడి భారీగా కనిపించింది. ముగింపు కార్యక్రమానికి హాజరైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి చేనేత వస్త్ర కళకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావుతో కలిసి ప్రదర్శనలో స్టాల్స్ ఏర్పాటు చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. మూడు రోజుల పాటు జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు చేనేత వస్త్రాలు, పోచంపల్లి ప్రత్యేక ఉత్పత్తులు, హస్తకళ వస్తువులను ఆసక్తిగా వీక్షించి కొనుగోలు చేశారు. ప్రదర్శనలో మహిళలు, యువత, ఉద్యోగులు, చేనేత అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోచంపల్లి చీరలు, డ్రెస్ మెటీరియల్స్, హోమ్ ఫర్నిషింగ్ ఉత్పత్తులు, సంప్రదాయ హస్తకళ వస్తువులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులు ఒకే వేదికపై అందుబాటులో ఉండటంతో కొనుగోలుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.తయారీదారుల నుంచి నేరుగా చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందని పలువురు సందర్శకులు తెలిపారు.ఇటువంటి ప్రదర్శనలు చేనేత కార్మికులకు ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్‌ను ని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రదర్శనలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సందర్శకులు నిర్వాహకులను కోరారు. చేనేత రంగ అభివృద్ధికి ఈ తరహా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఏడి జౌళి చేనేత అధికారి శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కంపెనీలో చోరీ కలకలం.. సిబ్బందిపైనే అనుమానాలు



**భూదాన్ పోచంపల్లి, జూన్ 7 (ప్రజాజ్యోతి):**

పట్టణంలోని నారాయణగిరి ప్రాంతంలో ఉన్న ఆకాశ్ మెటల్ ఇండస్ట్రీస్‌లో స్క్రాప్ బ్యాటరీల లెడ్ మాయమైన ఘటన కలకలం రేపింది. సంస్థలో నిల్వ ఉంచిన స్క్రాప్ బ్యాటరీల లెడ్ పరిమాణాన్ని తనిఖీ చేయగా, ఉండాల్సిన దానికంటే తక్కువగా ఉన్నట్లు గుర్తించిన సంస్థ మేనేజింగ్ పార్టనర్ పోలోజు రాజశేఖర్ పోలీసులను ఆశ్రయించారు. తన కంపెనీలో పనిచేస్తున్న కొందరు సిబ్బంది లెడ్‌ను అక్రమంగా తరలించి దొంగతనానికి పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ ఆయన పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లెడ్ కొరతకు గల కారణాలు, ఇందులో ఎవరి ప్రమేయం ఉందనే అంశాలపై విచారణ కొనసాగుతోందని ఎస్ఐ కె. భాస్కర్ రెడ్డి తెలిపారు.

# వెల్వర్తి మత్స్య సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

## సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు బత్తెపు శేఖర్ హామీ

**వలిగొండ జూన్ 07(ప్రజాజ్యోతి న్యూస్)**

మండలం వెల్వర్తి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. ఏడు సంవత్సరాల తర్వాత నిర్వహించిన సంఘ ఎన్నికలు ప్రశాంతంగా ముగియగా, ఎన్నికల్లో విజయం సాధించిన పాలకవర్గ సభ్యులు ఎన్నికల అధికారి కుర్ర సురేష్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు.సంఘ నూతన అధ్యక్షుడిగా బత్తెపు శేఖర్, ఉపాధ్యక్షుడిగా మారబోయిన పరుశురాం, కార్యదర్శిగా సురబోయిన దయాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా నిమ్మల శేఖర్, దుడ్డు ఆంజనేయులు, బొల్లెబోయిన శేఖర్, మారబోయిన అంజయ్య, దుడ్డు అండాలు, చెవ్వ ఎల్లమ్మలు బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన అధ్యక్షుడు బత్తెపు శేఖర్ మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సంఘ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేసి, సభ్యుల సంక్షేమం కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు.ముదిరాజ్ సమాజ సంక్షేమం, అభివృద్ధి, ఐక్యతతో పాటు సభ్యుల హక్కుల పరిరక్షణకు నూతన నాయకత్వం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. "నియంతృత్వ పాలనకు ముగింపు -- ప్రజాస్వామ్యానికి పట్టం కట్టిన వెల్వర్తి ముదిరాజ్ ఐక్యత" అనే నినాదంతో ముందుకు సాగుతామని తెలిపారు.కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల రాములు, చెవ్వ కృష్ణ, చెవ్వ బిక్షపతి, మారబోయిన బిక్షపతి, సారగండ్ల రాజు, దుడ్డు రమేష్, కాల్వల లింగస్వామి, చెవ్వ మధు, దాసబోయిన వెంకటేశం, దుడ్డు నవీన్, బొల్లబోయిన మధు, నిమ్మల సురేష్, నిమ్మల నవీన్, దుడ్డు గణేష్, బొల్లబోయిన వంశీ, మారబోయిన అనిల్, సారగండ్ల ఉదయ్ తదితర ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హాలియా,జూన్7(ప్రజా జ్యోతి)**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో1998 - 99 బ్యాచ్ కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.27 ఏళ్ల తర్వాత స్నేహితులందరూ ఒకేచోట చేరి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.పాఠశాల ప్రాంగణమంతా కలియ తిరిగి తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు.అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి,ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలతో



సందడి చేశారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.పోల సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి,ప్రభాకర్ రావు, వెంకటరమణా రెడ్డి, రామకృష్ణారెడ్డి,కే.వెంకట్రాంరెడ్డి పూర్వ విద్యార్థులు సురభి రాంబాబు,శ్రీశైలం,కడారి సైదులు, తలారి పరమేష్,తక్కెళ్ళపల్లి వెంకటేశ్వర్లు,కొండేటి శ్రీను,ఎన్ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు దినసరి కూలీ రూ.800 వర్తింప చేయాలి



**నాంపల్లి, జూన్,07(ప్రజా జ్యోతి):**

జూన్ 12న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి కర్నాటి సుధాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల, ఉపాధి హామీ కూలీల హక్కుల రక్షణకై పోరాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 20వ మహాసభలు జయప్రదం చేయాలని అన్నారు.ఈ మహాసభలలో వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా ఏర్పడిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని పాత చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని కోరుతూ పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి కూలీలకు దినసరి కూలీ రూ. 800 వర్తింప చేయాలి.రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇస్తామని ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి రూ.12,000 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, శ్రీకాంత్ ,ముత్తమ్మ లక్ష్మమ్మ, వెంకటయ్య పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ను కలిసిన కుమ్మర సంఘం నాయకులు

**కుమ్మర కుల సమస్యలపై మంత్రికి వినతి**

**కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం**

**నల్గొండ జూన్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):**





తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆదివారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం టి ఆర్ కె ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో కుమ్మర కుల సమస్యల పైన చర్చించారు. కుమ్మర సంఘం సమస్యల పరిష్కారం కోసం మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం నాయకులు మాట్లాడుతూ..... కుమ్మరులకు హైదరాబాదులో కుమ్మర ఆత్మ భవనం ట్రస్ట్ గురించి మూడు కోట్ల నిధులు కోరారు. రాష్ట్రంలో బోనాల పండుగ సందర్భంగా తొలి బోనం గురించి చర్చించారు. కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేసి కుమ్మర సమస్యలను పరిష్కరించాలని కోరారు. మంత్రి పున్నం ఈ సమస్యలను ఆరా తీసి సానుకూలంగా స్పందించి ఈ విషయాల పైన ముఖ్యమంత్రితో చర్చిస్తామని స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే. లక్ష్మీనారాయణ, టీ. కే. శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామన్ కోల్ వీరేశం, వృత్తిదారుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు గుండాల గోవర్ధన్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శిలు ఎగిరిశెట్టి వీరన్న, నిమ్మలూరి శ్రీనివాస్, రామన్ కోల్ ప్రభాకర్, నడికుడ అశోక్, ఆమంచి దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం సర్వసభ్య సమావేశ కరపత్ర ఆవిష్కరణ

**కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి: జిల్లా కన్వీనర్ రాధారావు భిక్షపతి**

**కొండమల్లేపల్లి, జూన్ 7, (ప్రజాజ్యోతి):**

దేవరకొండ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా కన్వీనర్ రాధారావు భిక్షపతి, దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటపల్లి కిరణ్ పిలుపునిచ్చారు.జూన్ 30న మంగళవారం ఉదయం 10 గంటలకు కొండమల్లేపల్లిలోని సాయి కృప ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుమ్మరులు ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలని సూచించారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాల్లో గ్రామ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. కుమ్మరుల హక్కుల సాధన కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిదానం పల్లి వెంకటస్వామి, నిమ్మనగోటి వెంకన్న, చిట్టిమల్ల ఆంజనేయులు, కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఏరుకొండ రాము, గణపురం వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి దశరథం, తోటపల్లి వెంకటయ్య, నెల్లికంటి గోపి, తోటపల్లి శ్రీనివాస్, బత్తుల ఎల్లయ్య, బొడ్డుపల్లి మల్లయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, బత్తుల ప్రసాద్, తోటపల్లి వెంకటేష్, బొడ్డుపల్లి బాలకృష్ణ, బొడ్డుపల్లి మల్లేష్ పాల్గొన్నారు.



# జూన్ 10న చలో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి .. యానాల దామోదర్ రెడ్డి

**ఆలేరు, జూన్ 7(ప్రజా జ్యోతి):**





కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 10న నిర్వహించనున్న "చలో కలెక్టరేట్" ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ధర్నా పిలుపు మేరకు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు పప్పులు, ఉప్పు, నూనె, కూరగాయలు వంటి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలతో ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయని, ఆదాయాలు పెరగకపోయినా ఖర్చులు మాత్రం రెట్టింపవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం, సామాన్య ప్రజలపై మాత్రం పన్నుల భారం మోపుతోందని ఆరోపించారు. ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బియ్యం, పప్పు, నూనె, గ్యాస్, పెట్రోల్, డీజిల్‌తో పాటు కూరగాయల ధరలు కూడా సామాన్య, మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌ను అతలాకుతలం చేస్తున్నాయని పేర్కొన్నారు. ధరల నియంత్రణ కోసం ఈనెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే చలో కలెక్టరేట్ ధర్నాలో కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలా సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, బొలగాని అశోక్, రేగు పాండు, జీవికలపల్లి గణేష్, ఏఐవైఎఫ్ నాయకులు బీరకాయల మధు, గొట్టిపాముల సునీల్, గిరబోయిన సుదర్శన్, గట్టికొప్పుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన పల్నాడు ఎస్ పి

**నాగార్జునసాగర్,జూన్,7 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా ఎస్ పి కృష్ణారావు సందర్శించారు నాగార్జునసాగర్ సందర్శనలో భాగంగా ఆయన నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను సందర్శించిన అనంతరం బుద్ధవనాన్ని సందర్శించారు బుద్ధవనం సందర్శన లో భాగంగా బుద్ధ చరితవనం,ధ్యానవనం,స్తూపవనాలను సందర్శించి సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు,అనంతరం మహాస్తూపంలోని ధ్యాన మందిరాన్ని సందర్శించారు,వీరికి బుద్ధవనం ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర బుద్ధవనం కండువా లతో,బ్రోచర్లతో సత్కరించారు.



# గ్రామాభివృద్ధికి సహకరిస్తాం

## సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి

## అభయ ఫౌండేషన్ చైర్మన్ సుంకు బాలచందర్ స్వామిజి

## స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్





**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 07, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పలువురు నేతలు, ఫౌండేషన్ చైర్మన్లు, స్వచ్ఛంద సంస్థల చైర్మన్లు, గ్రామానికి చెందిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, ఉన్నత విద్యావంతులు హామీ ఇచ్చారు. సంస్థాన్ నారాయణ గ్రామ అభివృద్ధి కమిటీ సమావేశం ఆదివారం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఈ గ్రామానికి చెందిన పలువురు గ్రామ అభివృద్ధి కోసం ముందుకు రావడం హర్షనీయమన్నారు. గ్రామంలో పుట్టి పెరిగిన పలువురు విద్యావంతులు ఉద్యోగులు వ్యాపారవేత్తలు రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ చైర్మన్ సుంకు బాలచంద్ర స్వామిజి, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, తెలంగాణ వర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ దాచేపల్లి రవీందర్ గుప్తా, మాజీ ఫారెస్ట్ అధికారి దీటి మల్లయ్య, ఓఎన్జిసి మాజీ ఉద్యోగి నరసింహ, ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు దేశిడి నరేందర్ రెడ్డి, దేశిడి ప్రభావతి, కొండ్రెడ్డి నరసింహ, గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మందుగల బాలకృష్ణ, వార్డు సభ్యులు, పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు వివిధ రంగాల చెందిన వ్యక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎం. శ్రీనివాస్ రెడ్డి

**కొండమల్లేపల్లి, జూన్ 7, (ప్రజాజ్యోతి):**



టి.యు.డబ్ల్యూ.జే (ఐ.జె.యు) జిల్లా కమిటీ అనుబంధంగా ఉన్న జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో నియమించడంలో భాగంగా కొండమల్లేపల్లి మండలానికి ప్రాతినిధ్యం కల్పిస్తూ ఎం. శ్రీనివాస్ రెడ్డిని జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన టి.యు.డబ్ల్యూ.జే (ఐ.జె.యు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ పెద్దలు, దేవరకొండ డివిజన్ కమిటీ అధ్యక్షులు గాదే గిరిధర్ రావు, డివిజన్ కమిటీ సభ్యులు, జిల్లా మహాసభల్లో నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన కలిమల నాగయ్యతో పాటు జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఎం. శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# గౌడ సొసైటీ నూతన చైర్మన్‌గా హుస్సేన్ గౌడ్

**-నియామక పత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు**

**-గీత కార్మికుల సంక్షేమమే నా ధ్యేయం... హుస్సేన్**

**హుజూర్ నగర్ జూన్ 07 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం గౌడ సంఘం ప్రముఖ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య సమావేశంలో హుజూర్నగర్ గౌడ (గీత కార్మిక) సొసైటీ నూతన చైర్మన్‌గా పండ్ల హుస్సేన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియ గౌడ సంఘం పెద్దలు, మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,బెల్లంకొండ చిరంజీవి గౌడ్, తండు ఉపేందర్ గౌడ్,సోమగాని భాస్కర్ గౌడ్, ఐల లక్ష్మణ్ గౌడ్ గౌడ యువజన సంఘం అధ్యక్షులు బెల్లంకొండ అమర్ గౌడ్, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, పాలకూరి బాబు,దొంతగాని నాగేశ్వరరావు గౌడ్, మరియు బెల్లంకొండ రామచంద్ర గౌడ్,వల్లపుదాసు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సాగింది. పెద్దలందరి సమక్షంలో కులబాంధవులంతా ఏకగ్రీవంగా ఈ నిర్ణయాన్ని ఆమోదించారు.

**గీత కార్మికుల సంక్షేమమే నా ధ్యేయం:**

చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం పండ్ల హుస్సేన్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన గౌడ పెద్దలకు, కులబాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దల మార్గదర్శకత్వంలో హుజూర్నగర్ పట్టణ పరిధిలోని గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ప్రమాద వశాత్తు గీత కార్మికులు ఇబ్బందుల్లో పడితే సొసైటీ తరఫున తక్షణ సహాయం అందేలా చూస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీమా సౌకర్యాలు ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రముఖులు,కల్లుగీత కార్మికులు, సొసైటీ పాత కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో కులబాంధవులు పాల్గొన్నారు.



# పల్లె జనం పాట కు ప్రశంస పత్రం

**మఠంపల్లి జూన్ 7 (ప్రజా జ్యోతి)**

ప్రజాకవి కీ,,శే,,సుద్దాల హనుమంతు జయంతి సందర్భంగా రవీంద్రభారతి హైదరాబాద్ లో కవి సమ్మేళనం మరియు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లికి గ్రామ కవి గాయకుడు కర్ల శ్రీనివాస్ రాసి వినిపించిన పల్లె జనం గుండె తడి తెలంగాణ పాట కవితకు ప్రముఖ జాతీయ అవార్డు గ్రహీత సినీ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ మరియు తెలంగాణ సాంస్కృతిక సలహా మండలి సభ్యులు దరువు అంజన్న దరువు ఎల్లన్న గార్లు ప్రశంస పత్రం అందించి అభినందించారు. తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి నామోజు బాలాచారి,తెలంగాణ సాహిత్య అకాడమి మరియు తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు కళాకారులు మేధావులు పాల్గొన్నారు శ్రీనివాస్ కు గ్రామస్థులు బంధు మిత్రులు అభినందనలు తెలియజేశారు.



# విజయ్ ప్రభుత్వం మూడు నెలలు కూడా ఉండకపోవచ్చు.. స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు..

డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రస్తుత తమిళనాడు ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం మూడు నెలలైనా కొనసాగుతుందా అనే చర్చ ప్రజల్లో మొదలైందని అన్నారు. తమ కూటమిలోని పార్టీల మద్దతుతోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని పేర్కొన్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడిన స్టాలిన్.. విజయ్ ప్రభుత్వం పనితీరు గురించి స్పందించారు 'విజయ్ ప్రభుత్వ పనితీరును ఆరు నెలల వరకు విమర్శించకూడదని నిర్ణయించుకున్నాం. అయితే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించే పరిస్థితిని తీసుకొచ్చాయి. ఐదు, ఆరు నెలలు కాదు.. మూడు నెలలైనా ఈ ప్రభుత్వం నిలుస్తుందా అనే సందేహం ప్రజల్లో కనిపిస్తోంది' అని స్టాలిన్ విమర్శించారు. ఓటర్లను కలవకుండా, బూత్ ఏజెంట్లను కూడా నియమించకుండా గెలిచిన పార్టీ ఎక్కువ రోజులు ఉంటుందని తాను అనుకోవడం లేదన్నారు తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించడాన్ని అడ్డుకోవాలనే ఏకైక లక్ష్యంతోనే టీవీకేకు మద్దతిచ్చేందుకు తమ కూటమిలోని భాగస్వామ్య పక్షాలను అనుమతించామని స్టాలిన్ తెలిపారు (ఖఎఅశ్రీ చీఖఙబ జూశీశ్రీఱఅఙం). తాము అలా చేయకపోతే తమిళనాడులో బీజేపీ పాలనకు మార్గం సుగమమయ్యేదని, తమ కూటమిలోని పార్టీల మద్దతుతోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని స్టాలిన్ పేర్కొన్నారు.